**కథ**

## ఏదో సరిగ్గా లేకపోవడం... అదేమిటో చెప్పలేకపోవడమే ఎడొలిసెన్స్.

# ఆమె

***

నాకు ఒంటరితనంతో పిచ్చెక్కిపోతోంది.

నిద్ర రాదు...

ఏదో భయం.

ఊరికే అందరి మీదా కోపం వస్తుంది. ఆ తర్వాత ఏడుపొస్తుంది!

నా గది తలుపు ధడేల్న వేసినా విసుగు చూపిస్తాను. రాత్రుళ్లు భోజనానికి పిలిస్తే ఆకలి లేదని నా అలక చూపిస్తాను. ఫ్రెండ్స్ తప్ప ఎవరూ దగ్గరివాళ్లుగా కనిపించడం లేదు. గంటల తరబడీ వాళ్లతో ఫోన్లో కబుర్లు చెబుతుంటే మనసుకి ఉపశాంతిగా ఉంటోంది.

''దివ్యా... దివ్యా... '' నాన్నగారి గొంతు కఠినంగా వినిపించింది. బహుశా ఈరోజు ఆలస్యంగా కాలేజీ నుంచి వచ్చినట్టు ఆయనకి తెలిసిపోయి ఉంటుంది. ఇప్పుడింక లెక్చర్ ప్రారంభిస్తారు. నాకు తెలుసు. మహాత్మాగాంధీ నుంచి థెరిస్సా వరకూ ఆ స్పీచ్‌లో చోటు చేసుకుంటారు. చివరికి చెప్పేదేమిటంటే నేను బాగా చెడిపోయాను!

''దివ్యా... ఎందుకు ఆలస్యంగా వచ్చావు?'' నాన్న కోపంగా అడిగారు.

నేను నెమ్మదిగా తలెత్తి ఆవిడ వైపు చూసాను.

''పోనీలెండి. వదిలెయ్యండి. దివ్యా... రామ్మా భోజనం చేద్దువుగాని...'' అంది.

ఆవిడ గొంతులో మార్దవం వింటే ఆవిడ నాకు సవతి తల్లి అని ఎవరూ అనుకోరు!

''నీకు తెలీదు సావిత్రీ! ఇదే పిల్లలు చెడిపోయే వయసు!'' అన్నారు నాన్న.

చెడిపోయే వయసు! అని ఒక వయసుని నిర్ధారిస్తున్నది ఈ పెద్దవాళ్ళే! మా తల దువ్వుకోవడం, నడవడం, నవ్వడం అన్నీ వాళ్లకి తప్పుగానే అనిపిస్తాయి.

''ఇంక ఆపండి బాబూ!'' అంది ఆవిడ.

''రా భోజనం చేద్దువుగాని'' నాన్న పిలిచారు.

''నాకు ఆకలి లేదు!'' నేను స్పీడ్‌గా పైకి వెళ్లి నా గది తలుపుధడేల్న మూసేసుకున్నాను. మనిషి వీలైతే తలుపులు వేసుకుంటాడు. వీలుకాకపోతే చెవులు మూసుకుంటాడు. ఇంతకన్నా నిరసన ఏ విధంగా చూపెట్టగలం?

సావిత్రి నాకు ఎనిమిదేళ్ల వయసున్నప్పుడు ఈ ఇంట్లోకి వచ్చింది.

''ఈవిడ మీ అమ్మ'' అన్నారు నాన్న.

''మా అమ్మ చచ్చిపోయింది'' చెప్పాను కసిగా.

''కొత్త అమ్మ'' నాన్న చెప్పారు.

''ఇవి చెప్పులూ, బట్టలూ కావు, కొత్తవి కొనుక్కోవడానికి!'' కోపంగా చెప్పి గదిలోకి వెళ్లిపోయాను.

సావిత్రి వచ్చాకా నాన్నతో గడిపే సమయం తక్కువైపోయింది. ఆయన వల్ల కాదు, నేనే ఆయనతో మాట్లాడడం మానేసాను.

సావిత్రి సినిమాల్లో సవతి తల్లిలా నా మీద నాన్నకి వున్నవీ, లేనివీ కల్పించి చెప్పి తిట్టించలేదు! నేను ఏ తప్పు చేసినా ఆ నేరం తన మీద వేసుకుని ఔదార్యమూ చూపించలేదు.

గాజు గ్లాసు పగులకొట్టే... ''అంత దూకుడు పనికిరాదు. పెంకులు నువ్వే ఎత్తు!'' అంది.

నేను కావాలనే చేతిలో గుచ్చుకుని పెద్ద కట్టు కట్టుకుని ఈ విషయం నాన్నతో చెప్పాను.

నాన్న బాధపడ్డారు. ఎంతైనా నాన్న కదా!

''సావిత్రీ... చిన్న పిల్లచేత గాజు పెంకులు ఎత్తిస్తావా? బుద్ధిలేదూ?..'' అని అరిచారు.

నాకు లోలోన చాలా సంతోషం వేసింది.

సావిత్రి ఏమీ మాట్లాడలేదు. నాన్న అన్నం కలిపి తినిపించారు.

మర్నాడు చెప్పింది ''దివ్యా... లోకం అంతా తప్పులు చేస్తే మన్నించేటంత పెద్ద మనసు చూపించరు. అన్నం కలిపి నోట్లో పెట్టే నాన్నలు లాంటి వాళ్లు ఉండరు!''

నాకు చాలా ఒళ్ళు మండింది. ఏదైనా ఘాటుగా అందామనుకున్నాను. కానీ సావిత్రి అప్పటికే అక్కడి నుంచి వెళ్లిపోయింది.

నేను లిల్లీలా జుట్టు కట్ చేయించుకుంటాను అంటే సావిత్రి ''ఒద్దు'' అంది.

నాన్న ఆమె మాట వినమన్నారు.

పండక్కి మిడ్డీ కొనుక్కుంటాను అంటే సావిత్రి చుడీదార్ కొనేసి తెచ్చింది. ఇలా అడుగడుగునా సావిత్రి నా జీవితానందాలకి అడ్డు వస్తూనే ఉంది.

నాన్నకి సావిత్రి అంటే చాలా ఇష్టం. ఎందుకో తెలియనంత అమాయకపు వయసేం కాదు నాది.

ఈ రోజు కాలేజీ ఎగ్గొట్టి లతా వాళ్లతో సినిమాకి వెళ్ళొచ్చాను.

గేట్లోనే సావిత్రి ''ఆలస్యం ఎందుకైంది?'' అని అడిగింది.

''నీకెందుకు చెప్పాలి?'' అని ఇంట్లోకి నడిచాను. అవును మరి నేను ఇప్పుడు కాలేజీ స్టూడెంట్‌ని. కిండర్ గార్డెన్ కిడ్‌ని కాదు!

సావిత్రి ముఖం చిన్నబోయింది.

అలా సావిత్రిని చూసినప్పుడల్లా నాకెంతో సంతోషంగా ఉంటుంది. ఎందుకంటే నాన్న ఆమెని పల్లెత్తు మాట కూడా అనరు. ఇంట్లో తనదే ఇష్టారాజ్యం అనుకుంటుంది పాపం!

ఇప్పుడు నాన్న పిలిచి అడిగితే, నన్ను వెనకేసుకొస్తున్నట్టుగా ఓవర్ ఏక్షన్ చేసింది. నామీద ఎంత ప్రేమో అని నాన్న మురిసిపోతారు. మగాళ్లకి తెలివితేటలుండవు. ఒళ్ళు తప్ప!

నాకు ఈ రోజు ఎంతో సంతోషంగా ఉంది. సావిత్రిని ఎదిరించినందుకు.

***

''ఏమ్మా... నిన్న కాలేజీకని చెప్పి ఎక్కడికి వెళ్లావు?'' ప్రిన్సిపాల్ అడుగుతోంది.

నేను ఆవిడ వైపు కాకుండా అక్కడ కూర్చున్న సావిత్రి వంక మింగేసేటట్లుగా చూసాను.

సావిత్రి మొహంలో విజయ దరహాసం కాబోలు నవ్వు కనపడింది.

''అదీ.. అదీ.. లతా ..బర్త్‌డే అనీ...?'' నీళ్లు నమిలాను.

''ఇంకోసారి ఇలా చేస్తే డిబార్ చేయాల్సి వస్తుంది. మీ మదర్ ఎంత కంగారుపడుతున్నారో చూశావా?'' ప్రిన్సిపాల్ గద్దించింది.

'ఈవిడ మా మదర్ కాదు' అని అరవాలనిపించినా భయం వల్ల నోరెత్తలేకపోయాను.

ప్రిన్సిపాల్ నాలుగు తిట్టి పంపించేసింది.

ఆరోజే నిశ్చయించేసుకున్నాను- సావిత్రికి బాగా బుద్ధి చెప్పాలని. అంటే ఆమెకి ఇష్టం లేని పనులు చెయ్యాలని.

సాయంత్రం జుట్టు మెడ దాకా కట్ చేసేసుకున్నాను.

సావిత్రి కళ్ళు పెద్దవి చేసి చూసింది.

స్వీటీకి, నీతాకి ఫోన్లు చేసి పెద్దగా నవ్వుతూ కబుర్లు చెప్పడం మొదలుపెట్టాను.

టీవీ చూస్తున్న సావిత్రి లేచి లోపలికి వెళ్లిపోయిందే గానీ ఏమీ అనలేదు.

రాత్రి భోజనాల దగ్గర నాన్నగారికి ఎక్కిస్తుందనీ, ఆయన తిడతారనీ ఎదురుచూశాను. అలాంటిదేం జరగలేదు.

సావిత్రి మౌనం నన్ను చిత్రవధ చేస్తోంది. మనసులో ఏం మాస్టర్ ప్లాన్లు వేస్తోందో నాకు అర్థం కావడంలేదు.

టిఫిన్‌లో ఉప్పెక్కువైందని పేచీలు పెట్టాను. నాన్నగారు ''అయితే నువ్వే చేసుకో. చిన్న పిల్లవి

కాదుగా!'' అని మందలించారు.

''వంట ఛండాలంగా వుంటోంది. వంట మనిషిని పెట్టొచ్చుగా!'' అని అరిచాను.


''నేను ఉన్నానుగా!'' అంది సావిత్రి.

''అవేం మాటలు?'' నాన్న పట్టుకోలేనట్లు అంటే నాకింకా కోపం ముంచుకొచ్చింది.

నా రూంలో వాల్‌సైజ్ హృతిక్ రోషన్ పోస్టర్ అంటించాను. చెవులు చిల్లులు పడేటట్లు రాక్ మ్యూజిక్ పెట్టాను.

సావిత్రి ఏమీ అనలేదు.

లతా వాళ్ల అన్నయ్య విజయ్‌తో స్నేహం చేసాను. డిస్కోథెక్‌లకి వెళ్లాను.



సావిత్రికి ఈ విషయం ఎవరో చెప్పారు.

ఒకరోజు నన్ను నిలదీసింది.

''బోయ్‌ఫ్రెండ్స్‌తో తిరుగుతున్నావటగా?'' అంది.

''అవును'' నిర్లక్ష్యంగా జవాబు చెప్పాను.

''ఈ వయసులో బుద్ధిగా చదువుకోవాలి. ఆ తర్వాత ఇవన్నీ!'' అంది.

''నీకు అనవసరం. ఇంకోసారి నా స్వంత విషయాల్లో కలగజేసుకుంటే మర్యాద దక్కదు'' అని వేలు ఆడించి చెప్పి కదిలాను.

''దివ్యా... ఇలారా!'' సౌమ్యంగానే పిలిచింది.

''ఏమిటీ?'' ఆగి రాష్‌గానే అడిగాను.

సావిత్రి దగ్గరకొచ్చి నేను ఊహించని విధంగా నా చెంప మీద ఈడ్చి కొట్టింది.

నేను గట్టిగా అరుస్తూ ''నీకెంత ధైర్యం? నాన్నగారు రానీ నీ సంగతి చెప్తా. నన్ను కొడ్తావా... నీకేం హక్కుంది? నువ్వు నాకు ఏమౌతావు'' అని ఏడ్చాను.

''మీ నాన్న రాగానే చెప్పు. లేదా నేనే చెప్తాను'' అని వెళ్లిపోయింది.

నాన్నకి నేను చెప్పలేదు. విజయ్‌తో వ్యవహారం గురించి బయటపడ్తుందని భయపడ్డాను.

సావిత్రి చెబుతుందనుకున్నాను. చెప్పలేదు.

ఆ మర్నాటి నుంచి విజయ్‌కి చాలా దగ్గరయ్యాను. సావిత్రి గురించి చెప్పుకుని ఏడిస్తే అతను దగ్గరికి తీసుకుని లాలించేవాడు. కార్లో డ్రైవ్‌లకని తీసుకెళ్లి ఐస్‌క్రీమ్ తినిపించేవాడు. అప్పుడప్పుడూ ముద్దు పెట్టుకునేవాడు. ఒకరోజు వాళ్లింట్లో ఎవరూ లేని టైంలో చాలా చొరవ తీసుకున్నాడు.

నేను విపరీతంగా భయపడి వద్దన్నాను. అతను మీదికి వస్తే తోసేసాను. అతనికి కోపం వచ్చింది.

రెండు మూడు రోజులు నా కోసం కాలేజ్ దగ్గరికి రాలేదు. నేను తట్టుకోలేకపోయాను. ఫోన్ చేసి సారీ చెబుతుంటే కట్ చేసేసాను. ఏడుస్తూ అన్నం మానేసి పడుకున్నాను.

చివరికి నా అంతట నేనే వాళ్ల ఇంటికి వెళ్లాను. ఎవరూ ఇంట్లో లేరు. అతను మాత్రం అతని గదిలో ఉన్నాడు. ఒంటరిగా కాదు! స్వీటీతో.

బలభద్రపాత్రుని రమణి

నన్ను చూసి ''రా...రా... ద్ద ఆర్థడాక్స్ గర్ల్‌వి కదా... అందుకే నిన్ను పవిత్ర గా వుండనిమ్మనీ ఇంకో గర్ల్‌ఫ్రెండ్‌ని చూసుకు న్నాను'' అని నా ముందే స్వీటీని ముద్దు పెట్టుక న్నాడు.

నేను ఏడుస్తూ ఇంటికి పరి త్తుకొచ్చేసాను.

రిజెక్షన్ తట్టుకోవడం నరక తో సమానం!

అన్నం నీళ్లూ సయించలేదు. గదిలోంచి బయటికి వెళ్ల బుద్ధి కావడం లేద . జ్వరం కూడా వచ్చింది.

నిద్రలో ఓ కలొచ్చింది. ఆ కలలో తెల్లని బట్టల్లో వున్న దేవదూత ఎగురు తూ కనిపించింది. బహుశా అమ్మ కాబోలు!

''అమ్మా...అమ్మా...'' అ పలవరించాను.

నా తల నిమురుతూ నా ద రే కూర్చుంది ఆ దేవదూత.

''నేను చచ్చిపోతాను. బతకను'' అని ఏడ్చాను.

''తప్పు! అలా అనకు!'' అ ది దేవదూత.

ఎంతో సిగ్గుగా ఉంది!'' అంది.

నేను అప్రయత్నంగా తల అడ్డంగా ఊపాను.

''విజయ్ కాకపోతే వాడికన్నా గొప్ప అర్హతలు కలవా డు ఇంకోడు వస్తాడు. ప్రేమ జీవితంలో ఒక భాగం మాత్రమే. జీవితం కాదు! దానికోసం చచ్చిపోతాననకూడదు. నేను... నేను కూడా నీ వయసులో ఒకతన్ని ప్రేమించాను. అతను నాకన్నా గొప్ప అమ్మాయి కనిపిస్తే నన్ను వదిలేశాడు. నేను చచ్చిపోవాలనుకోలేదు. ఎందుకంటే నామీద ఆధారపడ్డ ఒక గుడ్డి తండ్రీ, చిన్న తమ్ముడూ ఉండేవారు. అందుకే ఆ ఓటమిని మరిచిపోవడం ద్వారా జయించాను. బాధపడడం మానేస్తే జయించినట్లే! శత్రువు అపజయం పాలౌతుంది. అంతకన్నా గొప్ప అర్హతలు కల మీ నాన్న వచ్చి నన్ను పెళ్లి చేసుకున్నారు... తెలుసా?'' నన్ను గుండెల దగ్గరగా తీసుకుంటూ అంది.

''పడుకో... ఒంటరిగా కాదు... నేను నీకు తోడుగా ఉంటాను!''

## రంభను తిట్టిన రాధిక

**ఇటీవల రాధిక అనవసరంగా అందరిమీదా మండిపడుతోందట. రంభలాంటి పాపులర్ నటిని కూడా రాధిక తిట్టడం అందరినీ అప్‌సెట్ చేసింది. చెన్నైలో ఓ షూటింగ్ జరుగుతుండగా శరత్‌కుమార్‌ను పలకరించడానికి రంభ వచ్చిందిట. వాళ్లిద్దరూ మాట్లాడుకోవడం చూసి ఓర్వలేని రాధిక 'ఇక్కడ నీకేం పని? ఈ సినిమాలో నువ్వు లేవు కదా' అంటూ తిట్టడం మొదలుపెట్టిందట. చేసేదేమీ లేక రంభ కన్నీరు పెట్టుకుంటూ అక్కడి నుంచి వెళ్లిపోయింది.** **- శివానంద్**



''నన్ను విడిచి వెళ్లకమ్మా!'' అని వెక్కి వెక్కి ఏడ్చాను. ''ఎన్నడూ వెళ్లనమ్మా'' అంది ఆ దయార్ద్రహృదయిని.

కల కరిగిపోయింది. కళ్ల తెరచి చూస్తే మెత్తటి ఒడిలో ఉన్నాను. నా నుదుటి మీద వెచ్చని కన్నీటి బొట్లు జారి పడ్డాయి. సావిత్రిది!

నేను ఆశ్చర్యంగా చూశాను.

ఇన్నాళ్ల నుండీ నేను ఎదిరించినా అవమానించినా బాధపడని సావిత్రి.. వెక్కి వెక్కి ఏడుస్తోంది.

''దివ్యా... చచ్చిపోతానని మాత్రం అనకమ్మా! ఈ అమ్మ తట్టుకోలేదు'' అంది.

ఇంకా నాకు ఈ సంఘటన నమ్మశక్యంగా లేదు.

''ఈ వయసులో ప్రతి వా మోహాన్ని ప్రేమని భ్రమిస్తాం. అందులో దెబ్బతింటే ఓడిపోయాం అనుకోకూడదు. అనుభవం నేర్చుకున్నాం అని ఇంకో రి తప్పటడుగు వెయ్యకూడదు! నువ్వు తప్పు చేస్తే... ఆ నేరం మాది! నాదీ.. మీ నాన్నదీనమ్మా. మేం అన్‌ఫిట్ ని నిరూపించుకున్నాం తల్లిదండ్రులు . అందుకు

నేను ఆమె కౌగిట్లో కళ్లు మూసుకుని పడుకున్నాను.

దేవదూత నవ్వుతూ కనిపిస్తోంది. ఆమె ముఖం రోజా చూస్తున్నదే.. సావిత్రి ముఖం!

★ ★ ★

నాన్న నా తల నిమురుతూ అన్నారు.

''నీకో కథ చెప్పనా బంగారూ!''

''చెప్పు నాన్నా!'' అన్నాను.

''నేను చిన్నప్పుడు మా ఇంట్లో పనిచేసే ఓ వ్యక్తి ఇంటికి వెళ్లాను. వాళ్లు చాలా బీదవాళ్లు. కానీ ఆ ఇంటికి మాటి మాటికి వెళ్లాలనిపించేది. కారణం వాళ్ల అమ్మాయి. ఆ చిన్న పిల్ల ఎప్పుడూ నవ్వుతూ నన్ను రకరకాల ఆటలు ఆడడానికి పిలిచేది.

ఒకరోజు ఆమె రెండు రబ్బరు బొమ్మలతో ఆడుకుంటూ ఉండగా, మా బిల్డింగ్ మీద నుంచి చూసి పరిగెత్తుకు వెళ్లాను. ఒకటి ముక్కు విరిగిపోయిన చిలకబొమ్మా... రెండోది బావున్న గుర్రం బొమ్మా! నేను రెండోదాన్ని చేతిలోకి తీసుకుని చూశాను.

''బావుందా?'' అడిగింది.

''ఊఁ!''

''అయితే తీసుకో!''

''ఒద్దు. ఇంట్లో ఎక్కువే ఉన్నాయి నాకు!''

''నాకూ ఇది ఎక్కువే... ఇంకోటి వుందిగా!'' దర్పంగా మనస్ఫూర్తిగా దానం చేస్తూ అంది, బావున్న బొమ్మని!

''ఎంత మంచిపిల్లా?'' అప్రయత్నంగా అన్నాను.

''అవునమ్మా. అప్పుడే అనుకున్నాను. ఎంత సంపాదించినా ఆమె దగ్గరున్న ధనం చాలా మంది దగ్గర ఉండదని! అది సంతృప్తి. ఆ అమ్మాయే... సావిత్రి. మీ అమ్మ పోయాకా వెళ్లి నీ కోసం నన్ను పెళ్లి చేసుకోమని అడిగినప్పుడు.. ఏమందో తెలుసా?... సరే కానీ మనకి ఒక్క పిల్ల చాలు.. దివ్యా!'' అంది. ఆ మాట మీదే ఉండిపోయింది.

నాన్న మాటలింకా పూర్తికాకముందే నేను ఏడుస్తూ ''అమ్మా..'' అంటూ ఆమె దగ్గరికి పరుగెత్తాను.

సావిత్రి ఆహా... కాదు.. 'అమ్మ' నవ్వుతూ చేతులు జాపింది.

**LOVE CURES PEOPLE-BOTH THE ONES WHO GIVE IT AND THE ONES WHO RECEIVE IT.**